# బీఆర్ఎస్ విజయం ఖాయం..

- ప్రజలంతా సీఎం కేసీఆర్ వైపే ఉన్నారు..
- 30 ఏండ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ చేసిందేమీ లేదు..
- గెలిచిన తరువాత సింగరేణి, ప్రజల సమస్యలు పరిష్కరించుకుందాం
- బీఆర్ఎస్ చెన్నూర్ అభ్యర్థి, విప్ బాల్క సుమన్

మందమర్రి, నవంబర్ 28: ప్రజలంతా సీఎం కేసీఆర్‌కు మద్దతుగా ఉన్నారని, చెన్నూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ గెలుపు ఖాయం అయిందని, దానిని ఎవరూ ఆపలేరని బీఆర్ఎస్ చెన్నూర్ ఎమ్మెల్యే అభ్యర్థి, ప్రభుత్వ విప్ బాల్క సుమన్ ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారం ముగింపులో బాగంగా మంగళవారం మందమర్రి పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు బతుకమ్మలు, బోనాలతో భారీ సంఖ్యలో తరలివచ్చి స్వాగతం పలికారు. మార్కెట్, పాతబస్టాండ్ ఏరియాలోల ఎంతో ఉత్సాహంగా దేఖ్‌లేంగే అనే పాటకు విప్ సుమన్‌తో కలిసి మహిళలు, నాయకులు, కార్యకర్తలు నృత్యాలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ వాతావరణం తమకు అనుకూలంగా ఉందని నెల రోజులుగా మీరు చేసిన కష్టం వృథాగా పోదని మంచి మెజారిటీతో గెలవడం ఖాయమని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వివేక్ వెంకటస్వామితో పాటు ఆయన తండ్రి, సోదరుడు 30 ఏండ్ల పాటు నియోజకవర్గ ప్రజల ఓట్లతో గెలిచి అధికారంలో ఉండి నియోజక వర్గానికి చేసిందేమిటని ప్రశ్నించారు. ప్రజల ఆశీర్వాదంతో నియోజక వర్గాన్ని మరింత అద్భుతంగా అభివృద్ధి చేసుకుందామని పేర్కొన్నారు. అవతలి వ్యక్తులు గిచ్చి ఖయ్యం పెట్టుకునేందుకు కుయుక్తుల పన్నుతున్నారని మరో రెండు రోజుల పాటు ఎంతో సంయమనంతో ఓపికగా ఉండాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. తన బంధువుల, రక్త సంబంధీకులు పార్టీ శ్రేణులేనని భవిష్యత్‌లో అండగా నిలిచి కుటుంబ సభ్యుడిగా అందరికీ అండగా ఉండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జే.రవీందర్, మేడిపల్లి సంపత్, డాక్టర్ రాజారమేశ్, సొతుకు సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.



మందమర్రిలో ప్రజలకు అభివాదం చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి, విప్ బాల్క సుమన్



మందమర్రిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



చెన్నూర్ రూరల్ : నాగాపూర్‌లో..

**కాంగ్రెస్‌కు ఓటు వేస్తే చంద్రబాబుకు వేసినట్లే**

రామకృష్ణాపూర్, నవంబర్ 28: కాంగ్రెసు పార్టీ ఓటు వేస్తే చంద్రబాబుకు వేసినట్లేనని బీఆర్ఎస్ పార్టీ చెన్నూరు అభ్యర్థి, ఎమ్మెల్యే బాల్క సుమన్ మంగళవారం అన్నారు. క్యాతనపల్లి మున్సిపాలిటీలోని ఆర్కే4గడ్డ (శాంతినగర్) నుండి రాజీవ్ చౌక్, భగత్ సింగ్‌నగర్, విఠల్‌నగర్, హనుమాన్ నగర్, జవహర్‌నగర్, సూపర్ బజార్ సెంటర్ మీదుగా అంగడి బజార్ వరకు సుమారు 6 వేల మంది బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, సోషయల్ మీడియా వారియర్స్, మహిళలు ర్యాలీ నిర్వహించారు. ఎన్నికల ప్రచారం చివరి రోజున అంగడి బజార్‌లో ఏర్పాటు చేసిన ఎన్నికల ముగింపు సమావేశంలో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే బాల్క సుమన్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెసు పార్టీ 50 ఏండ్ల పాలనలో చెన్నూరు నియోజకవర్గం ప్రజలకు చేసిన అభివృద్ధి ఏమీ లేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ లీడర్లను నమ్మి ఓటు వేసి మోసపోవద్దని అన్నారు. రామకృష్ణాపూర్ పట్టణంలో సింగరేణి స్థలాల్లో నిర్మించుకొని నివాసం ఉంటున్న ఇండ్ల పట్టాలు అందించి పట్టణానికి తిరిగి పునర్జీవం పోశానని తెలియచేశారు. క్యాతనపల్లి వద్ద ఆర్వోబీ పనులు కొనసాగుతున్నాయని, వేల కోట్ల రూపాయలతో క్యాతనపల్లి మున్సిపాలిటీలో అభివృద్ధి చేశామని తెలిపారు. పట్టణంలో 132/11 కేవీ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేసి విద్యుత్ సమస్యలు లేకుండా చేయడం జరిగిందన్నారు. పట్టణంలోని ప్రధాన రహదారులు అన్ని బీటీ రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిపారు. 7.20 కోట్ల సమీకృత మార్కెట్ నిర్మాణం త్వరలోనే పూర్తి కానుందని తెలిపారు. నీరుపేదల కోసం 286 డబుల్ బెడ్ రూమ్‌ల ఇండ్లు పూర్తయ్యాయని త్వరలోనే పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీలోని గద్దెరాగడి ప్రాంతం శ్రీనివాస గార్డెన్ నుండి గాంధారి వనం వరకు పోర్ లైన్ రోడ్డు నిర్మాణ పనులు, సెంట్రల్ లైటిం గ్ పనులు ప్రారంభమై కొనసాగుతున్నాయని తెలిపారు. మరో సారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కంభగోని సుదర్శన్ గౌడ్, ఇన్‌చార్జి గాండ్ల సమ్మయ్య, డా. రాజారమేశ్ బాబు, వార్డు కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలున్నారు.



కోటపల్లి : సర్వాయిపేటలో ప్రచారం చేస్తున్న సర్పంచ్ వసంత కుమారి, నాయకులు

**ఇంటింటా ప్రచారం**

చెన్నూర్, నవంబర్ 28: చెన్నూర్ పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రచారంలో చివరి రోజైన మంగళవారం ఇంటింటికీ వెళ్లి నమూనా బ్యాలెట్‌ను చూపిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ నవాజొద్దీన్, కౌన్సిలర్లు కమ్మల శ్రీనివాస్, వేల్పుల సుధాకర్, రేవెల్లి మహేశ్, జగన్నాథుల శ్రీను, జోడు శంకర్, దోమ కొండ అనిల్, తుమ్మ రమేశ్, వేముల శారద, మేడ స్రవంతి, మున్సిపాలిటీ కో–ఆప్షన్ సభ్యుడు అయూబ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మానికరౌతు శంకర్, ఖాజాఖంరోద్దీన్, రుద్రబట్ల సంతోష్, మాజీ సర్పంచ్ సాధనబోయిన కృష్ణ, బీఆర్ఎస్ నాయకులు రాంలాల్ గిల్డా, జాడి తిరుపతి, నాయిని సతీశ్, అరీఫ్, మేడ సురేశ్‌రెడ్డి, పెండ్యాల లక్ష్మణ్, వెంకటనర్సయ్య, తదితరులున్నారు.

**కోటపల్లి మండలంలో జోరుగా ప్రచారం**

కోటపల్లి, నవంబర్ 28 : కోటపల్లి మండలంలోని సర్వాయిపేట గ్రామంలో సర్పంచ్ పసునూటి వసంత కుమారి, గ్రామ యువత, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో బాల్క సుమన్‌కు మద్దతుగా కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు.

**బాల్క సుమన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి**

చెన్నూర్ రూరల్, నవంబర్ 28: మండలంలోని కత్తరశాల, ఎర్రగుంటపల్లి, కొమ్మెర, ముత్తరావుపల్లి, పొక్కూర్, నాగాపూర్, ఆస్నాద్, ఓత్కులపల్లి, కిష్టంపేట, సుందరశాల, సుద్దాల, అక్కెపల్లి, దుగ్నెపల్లి గ్రామాల్లో సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు ప్రచారం చేశారు. కాంగ్రెస్‌తో వస్తే ఇప్పటి పథకాలన్నీ నిలిపివేస్తారని, దీంతో రైతుల పరిస్థితో పాటు సామాన్యుల పరిస్థితి దారుణంగా మారుతుందని తెలిపారు. బాల్క సుమన్ కారు గుర్తుకు ఓటు వేసి అధిక సుమన్‌ను భారీ మెజారిటీతో గెలిపించుకొని మండలాన్ని మరింతగా అభివృద్ధిలోకి తీసుకపోవాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు మడక స్వప్న, తాళ్లపెల్లి జయలక్ష్మి, అయిత పార్వతీ, కుక్కడపు నరేందర్, పాగె రాజమల్లు, డెబ్బ రవీందర్, అన్నల మానస, మాడ సుమలత, బుర్ర రాకేశ్ గౌడ్, ముత్యాల మౌనిక, చెడెంక పున్నం, పెద్దింటి స్వరూప, ఎంపీటీసీ ఇనడంటి వసంత వెంకటేశ్వర్ రావు, నగావత్ శ్రీనివాస్, ఉప సర్పంచ్ నస్కూరి శ్రీనివాస్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బండారి సత్యనారాయణ, నాయకులు అన్నల తిరుపతి, అయిత సురేశ్‌రెడ్డి, చెరుకు తిరుపతి రెడ్డి, తుపాకుల సంతోష్, మాడ మాధవ రెడ్డి, నాయకులు తదితరులున్నారు...



రామకృష్ణాపూర్ : ర్యాలీకి హాజరైన నాయకులు, కార్యకర్తలు, మహిళలు



చెన్నూర్ : ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

**మందమర్రిలో జోరుగా ఎన్నికల ప్రచారం**

మందమర్రి, నవంబర్ 28: మందమర్రి మున్సిపాలిటీలో చివరి రోజుల బీఆర్ఎస్ నాయకులు అన్ని వార్డులలో ర్యాలీలు, నినాదాలతో హోరెత్తించారు. కాలనీల్లో ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ అభ్యర్థి, విప్ బాల్క సుమన్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## బాల్క సుమన్‌ను గెలిపించుకుందాం..

- ఓయూ జేఏసీ చైర్మన్ మందాల భాస్కర్

చెన్నూర్, నవంబర్ 28: చెన్నూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, తెలంగాణ ఉద్యమకారుడు, ఉస్మానియా యూనివర్సిటీ ముద్దు బిడ్డ బాల్క సుమన్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుందామని ఉస్మానియా యూనివర్సిటీ (వోయు) జేఏసీ చైర్మన్ మందాల భాస్కర్ అన్నారు. చెన్నూర్‌లో మంగళవారం ఆయన మాట్లాడుతూ మా ఉస్మానియా యూనివర్సిటీ ఉద్యమ ముద్దు బిడ్డ బాల్క సుమన్ చెన్నూర్ నియోజకవర్గానికి ఎమ్మెల్యే అయిన తర్వాత ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. వివేక్ కేవలం తన ఆస్తులను కాపాడుకోవడం కోసం కొద్ది రోజులు బీజేపీ పార్టీ, కొద్ది రోజులు కాంగ్రెస్ పార్టీలను మారుతున్నారని తెలిపారు. రేవంత్‌రెడ్డి ఆహంకారంతో మాట్లాడుతూ ఓయూ విద్యార్థులు అడ్డమీద కూలీలని, బీర్ల కోసం, బిర్యానీ కోసం ఎగబడుతున్నారని మాట్లాడిన మాటలను ఆయన తీవ్రంగా ఖండించారు. చెన్నూర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బాల్క సుమన్‌కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ సమావేశంలో వోయు జేఏసీ నాయకులు చెన్నమల చైతన్య, క్యాదాసి రవికుమార్, గడ్డమీది రాజశేఖర్, తిక్కల ప్రశాంత్, కొండ విజయ్, నేదునూరి హరీశ్, జనవరాజు అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఓయూ జేఏసీ చైర్మన్ మందాల భాస్కర్

## చెన్నూర్ అభివృద్ధికే పట్టం కడదాం..

- బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కోఆర్డినేటర్ పెంట అజయ్ పటేల్

జైపూర్, నవంబర్ 28: చెన్నూర్ అభివృద్ధికి పట్టం కడదామని బాల్క సుమన్‌ను మళ్లీ గెలిపించుకుందామని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కో ఆర్డినేటర్ పెంట అజయ్ పటేల్ అన్నారు. మంగళవారం జైపూర్ మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో బీసీ విద్యార్థి సంఘం నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులు అధికారంలో ఉన్నప్పుడు నియోజకవర్గంలో తట్టెడు మట్టి తీసి పని చేసిన దాఖలాలు లేవని మండిపడ్డారు. విద్యార్థి ఉద్యమ నాయకుడిగా తెలంగాణ ఉద్యమంలో వందలాది కేసులు ఎదుర్కొన్న బాల్క సుమన్ ఈ ఐదేళ్ల కాలంలో అనేక రంగాల్లో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసినట్లు తెలిపారు. ప్రజలు ఐదేళ్ల కిందటి చెన్నూర్‌ను ఇప్పటి చెన్నూర్‌ను బేరీజు వేసుకోవాలని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ హయాంలో సంక్షేమ పథకాలు దేశంలోనే ఎక్కడా లేని విధంగా ప్రవేశపెట్టినట్లు పేర్కొన్నారు. హాస్టల్ విద్యార్థులకు సన్నబియ్యం, విదేశీ విద్య కోసం 20 లక్షల రూపాయలు పేదలకు స్కాలర్‌షిప్ రూపంలో ఇచ్చి విదేశాల్లో ఉన్నత చదువులకు పంపిస్తున్న ఘనత మన తెలంగాణదేనని పేర్కొన్నారు. బీఆర్ఎస్‌తోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. బాల్క సుమన్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుందామని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు సుంకరి పోతరాజు, తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రసాద్, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ ఇన్‌చార్జి పెద్దపెల్లి మ ధుకర్, ఆకుల శ్రీనివాస్, ఆకుల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కో ఆర్డినేటర్ పెంట అజయ్ పటేల్